# దాహం — దాహం ...

బుచ్చయ్య పక్కనున్న పల్లెటూరునుండి హైదరాబాద్‌కి కోర్టు పనిమీద వచ్చాడు. మధ్యాహ్నం అయ్యేసరికి అతని పని పూర్తయి పోయింది.

కోర్టునుండి బయటికి వచ్చిన బుచ్చయ్యకి దాహం వేసింది. రోడ్డు మీద ఎక్కడైనా సోడా బండి ఏమైనా కనిపిస్తుందేమోనని చుట్టూ కలియ జూశాడు. ఉహూ.... ఎక్కడా కనుచూపు మేరలో ఏమీ కనిపించలేదు. అతనికి సంజీవరెడ్డి నగర్‌లో స్నేహితుడున్నాడు.. అతను నార్త్‌నుండి ఈ మధ్యనే ట్రాన్స్‌ఫర్ అయి హైదరాబాద్‌కి వచ్చాడు. ఎప్పుడైనా నువ్వు హైదరాబాద్‌కి రావడం తటస్థపడితే నన్ను కలువ్ అంటూ ఒక నెల క్రితం అతని దగ్గర్నుండి బుచ్చయ్యకి ఉత్తరం వచ్చింది. ఆ ఉత్తరం జేబులో పెట్టుకుని హైదరాబాద్ బయలుదేరాడు బుచ్చయ్య. ఎందుకంటే ఉత్తరంలో తన స్నేహితుడి అడ్రస్ ఉంది.

ఎలాగూ ఫ్రెండ్ ఇంటికి వెళ్తున్నానుకదా.... మంచినీళ్ళు అక్కడ తాగొచ్చులే అనుకున్నాడు బుచ్చయ్య.

అక్కడినుండి సంజీవరెడ్డి నగర్‌కి ఆ బస్సు ఈ బస్సూమారి గంటకి చేరాడు. జేబులోని అడ్రసు తీసి ఇల్లు కోసం వెతకడం ప్రారంభించాడు. ఇంటి నెంబర్లు ఒక వరస ప్రకారం లేవు. అందుచేత అడ్రసు కనుక్కోవడం చాలా కష్టం అవుతుంది. అరగంటపాటు ఆ వీధీ ఈ వీధీ తిరిగాడు. ఫలితం కనిపించలేదు. బుచ్చయ్యకి దాహం ఎక్కువైంది. ఇంక తట్టుకోవడం కష్టం.. చుట్టూ కలియజూసిన బుచ్చయ్య కళ్ళు మెరిశాయ్.

వీధికొళాయ్..

ఒక పరుగున వీధి కొళాయ్ దగ్గరికి వెళ్ళి గిరగిర తిప్పి దోసిలి పట్టి వంగి నిలుచున్నాడు.

ఏదీ?.. ఒక్కచుక్క రాల్లేదు. ఆశ్చర్యంగా కొళాయివంక చూసి మళ్ళీ గిరగిరా వెనక్కి ముందుకి తిప్పి దోసిలి పట్టాడు. ఉహూ.. ఏమీ ప్రయోజనం కనిపించలేదు. ఆశ్చర్యంగా కొళాయివంక చూస్తున్న బుచ్చయ్యమీద హఠాత్తుగా రాళ్ళవాన కురవడం మొదలయింది..

బుచ్చయ్య కంగారుగా అటూ ఇటూ పరిగెత్తాడు.

"కొట్టండి.. కొట్టండి.. పిచ్చోడు.. పిచ్చోడు.."

కొందరు స్కూలు పిల్లలు కేకలు వేస్తూ రాళ్ళు విసరసాగారు.

బుచ్చయ్య పరుగువేగం పెంచాడు.

ఈ గందరగోళం చూసి దారినపోయే ఆసాములు ఇద్దరు బుచ్చయ్యని ఆపారు

"ఏంటయ్యా గోల?.." అని అడిగారు ఇద్దరూ.

"ఏమోనండి..వీళ్ళంతా హఠాత్తుగా నావెంటబడి పిచ్చోడుపిచ్చోడని రాళ్ళేస్తున్నారు" అన్నాడు భయంభయంగా గుడ్లు మిటకరిస్తూబుచ్చయ్య.

"ఏంటిబాబూ.. ఎందుకలా ఆయనమీద రాళ్ళేస్తున్నారు.. ఆ?.." పిల్లల్ని గదమాయించారు ఆసామలిద్దరూ.

"మరేమోనండీ.. ఈయనండీ.. వీధి కొళాయండీ.. తిప్పి.. మరేమోనండి దోసిలిపట్టి నిలుచున్నాడండీ.." అన్నాడు ఒక కుర్రాడు జారిపోతున్న నిక్కరు పైకి లాక్కుంటూ.

ఆ ఇద్దరూ ఆశ్చర్యంగా బుచ్చయ్యవంక చూశారు.

"నువ్వు.. ఆ వీధికొళాయి తిప్పి.. నీళ్ళు త్రాగడం కోసం చూశావా?.." ఏక కంఠంతో అడిగారు.

బుచ్చయ్య హుషారుగా తలూగిస్తూ అన్నాడు.

"అవును.. ఏం?"

అంతే..ఆ ఆసాములిద్దరూకిందికిమెల్లగా వంగిచెరొకరాయితీసారు.

బుచ్చయ్య భయంభయంగా వాళ్ళవంక చూశాడు.

"ఏంటి.. మీరు కూడా రాళ్ళుతీశారు?.."

"నిన్నుకొట్టడానికి.."

"నన్నా.... ఎందుకు?.... మీరుకూడా నన్ను పిచ్చోడని అనుకుంటున్నారా?" వెనక్కి అడుగులువేస్తూ ప్రశ్నించాడు బుచ్చయ్య.

"పిచ్చోడివి కాకపోతే మరి ఆ కొళాయ్ ఎందుకు తిప్పావ్?"

బుచ్చయ్యకి జ్ఞానోదయం అయినట్లు అనిపించింది.

"సర్లెండి. అలాగే..హిహి. వేరేకొళాయి దగ్గరికివెళ్తాను.."అన్నాడు.

ఆ అసాములిద్దరూ ముఖాముఖాలు చూసుకున్నారు.


"వేరే కొళాయి దగ్గరికి వెళతావా?.."

"ఊ.."

"నీదీ ఊరు కాదా?.."

"ఉహు.. పక్క ఊరు. కోర్టు పనిమీద వచ్చాను" అన్నాడు బుచ్చయ్య అమాయకంగా.

ఆసాములిద్దరూ ఘొల్లున నవ్వారు.




"అద్గదీ.. అలా చెప్పు.. నువ్వీ ఊరువాడివి కాదన్నమాట. నీళ్ళ కోసం కొళాయి తిప్పుతుంటే పిచ్చాడివేమో అనుకున్నాం.."

"ఏం.. ఈ ఊర్లో కొళాయిలు పిచ్చాళ్ళే తిప్పుతారా?"

"మరి కాకపోతే ఏంటి?., హైదరాబాద్‌లో కొళాయిల్లో నీళ్ళు వస్తాయని ఎవడు చెప్పాడు నీకు?.. అందులోనూ వీధి కొళాయిల్లో, రెండుమూడు రోజులకి ఒకసారి ఒక గంటమాత్రం నీళ్ళు వదులుతారు.. ఈ వేళ పొద్దున్నే నీళ్ళు వదిలారు కాబట్టి మళ్ళీ ఎల్లుండో అవతల ఎల్లుండో వదుల్తారు.." అన్నారు ఆసాములిద్దరూ.

"బాబ్బాబ్బా.. బ్బాబూ.. నాకిందాకట్నుండీ గొంతెండిపోతుంది. కాస్త మీ ఇంట్లో తాగడానికి నీళ్ళు ఇప్పిస్తారా?" బుచ్చయ్య వాళ్ళని బతిమలాడ్తూ అడిగాడు.

"ఓసారి కళ్ళుమూస్కో. చెప్తాం." చిలిపిగా చూస్తూ అన్నారు ఆసాములిద్దరూ.

బుచ్చయ్య కళ్ళు మూస్కున్నాడు. ఒకటి.... రెండు..... మూడు.. నాలుగు..

క్షణాలు గడుస్తున్నాయ్.

"కళ్ళు తెరవనా?.." కళ్ళు మూస్కునే అడిగాడు బుచ్చయ్య.

నిశ్శబ్దం.. సమాధానమే రాలేదు. అనుమానం వచ్చిన బుచ్చయ్య మెల్లగా కళ్ళు తెరిచాడు.

అక్కడ పిల్లలు లేరు . ఆసాములిద్దరూ లేరు. అందరూ మాయ మయ్యారు.

బుచ్చయ్య మెల్లగా కాళ్ళీడ్చుకుంటూ మళ్ళీ తన స్నేహితుడి ఎడ్రసు వెతకడం ప్రారంభించాడు. ఎలాగైతేనేం ఒక అరగంటకి ఆ ఇల్లు కనుకున్నాడు.కానీ ఇల్లు తాళంవేసి ఉంది.పక్కింటివాళ్ళని అడిగాడు.

ఆయనా?.. హైదరాబాద్‌లోని నీళ్ళకరువు తట్టుకోలేక ఎక్కడినుండి వచ్చాడో అక్కడికే ట్రాన్స్‌ఫర్ పెట్టుకొని వెళ్ళిపోయాడు" అంది పక్కింటావిడ.

"హిహిహి.." అన్నాడు బుచ్చయ్య.

ఇంటావిడ బుచ్చయ్య వంక కోపంగా చూసింది.

"ఏం ఇంట్లో మగాళ్ళు లేరని వెర్రివేషాలు వేద్దామని చూస్తున్నారా?" అంది.

"అబ్బే కాదండి.. తాగడానికి కాస్త మంచినీళ్ళు ఇస్తారేమోనని.."

మీకు మంచినీళిస్తే మేమేం తాగం?.. ఎవర్ని అడుక్కోం?.."

దభేలుమని ముఖంమీద తలుపేసేసింది ఆవిడ.

బుచ్చయ్య హతాశుడయ్యాడు. నాలుక పిడచ కట్టుకుపోతూంది.. పోనీ కూల్ డ్రింక్ తాగుదామంటే బాగా తియ్యగా ఉంటుంది. అతనికి అసలే షుగర్ చాలా ఏక్కువగా ఉంది. అయినా కూల్ డ్రింక్ తాగితే మంచినీళ్ళు తాగినట్లు ఉండదు కదా?

హఠాత్తుగా బుచ్చయ్యకి బ్రిలియంట్ అయిడియా వచ్చింది.. మెయిన్ రోడ్డు మీదకి వచ్చి అక్కడ ఉన్న ఒక హోటల్లో దూరాడు.

"ఏం కావాలి?.." అన్నాడు సర్వరు వచ్చి.

"రెండిడ్లీ.." విలాసంగా కాళ్ళూగిస్తూ అన్నాడు బుచ్చయ్య.

"మంచినీళ్ళు వద్దా?.." అన్నాడు సర్వరు.

మంచినీళ్ళువిడిగాచెప్పాలా?ఎలాగూ మీరేతెస్తారుగాటిఫిన్‌తోబాటు"

"అమ్మా.. ఆశ దోశ అప్పడం వడ.." చంకకింద కొట్టుకుంటూ అన్నాడు సర్వరు.

"మంచినీళ్ళు కూడా ఆర్డరిస్తేనే తెస్తాం.. దానికి కూడా బిల్లేస్తాం.."

"అలాగే రెండిడ్లీ, రెండు గ్లాసుల మంచినీళ్ళు తే.." అన్నాడు సర్వరు వంక ఆశ్చర్యంగా చూస్తూ.

"మరి మంచినీళ్ళకి డబ్బులున్నాయా?.. నిన్న ఒకతను మంచినీళ్ళకి డబ్బులివ్వాలని తెలీదు.. నా దగ్గర టిఫిన్‌కి మాత్రమే డబ్బులున్నాయ్ అన్నాడు. అలా చేసినందుకు ఆయనకి పది కొరడా దెబ్బలు కొట్టామనుకోండి.. టిఫిన్ డబ్బులు ఇవ్వకపోయినా ఏమనడుగానీ మంచినీళ్ళ డబ్బులు ఇవ్వకపోతే మా సేటు ఊర్కోడు.."

"మంచినీళ్ళకి

డబ్బులున్నాయిలే.." అన్నాడు బుచ్చయ్య ధీమాగా.

"డబ్బులు చూపిస్తేనేగానీ తేను.. ఇది మా సేటుగారి ఆర్డరు ." బుచ్చయ్య విసుగ్గా జేబులో చెయ్యిపెట్టి గుడ్లు తేలేసాడు.

"అ్రరెనాజేబులోపర్సుతేదు.ఇందాకఆర్టీసీబస్సులోఎవరోకొట్టేశారు."

"నీలాంటివాళ్ళని చాలామందిని చూశాం. ఇహ చాల్లే.. లే.." అన్నాడు సర్వరు.

నీరసంగా బయటికి అడుగులు వేశాడు బుచ్చయ్య. రెండుమూడు ఇళ్ళలో తాగడానికి నీళ్ళు అడిగితే వాళ్ళు బిచ్చగాడిని చూసిన దాని కంటే నికృష్టంగా చూశారు.

ఒకఇంట్లో బావి ఉందని తెలిసి ఆ యింట్లో అడిగాడు.

"ఇలా ఎలా చేస్తే కాలనీలోని అందరూ మా బావిమీద పడ్తారు.. రెండ్రోజుల్లో బావిలోని నీళ్ళు అయిపోతాయ్. అప్పుడు మేమెక్కడికి పోము" అన్నాడు ఇంటి యజమాని.

బుచ్చయ్యకి తిరిగి తిరిగి విసుగొచ్చింది. ప్రజలకు మంచినీళ్ళు

కూడా ఇవ్వలేని ప్రభుత్వం ఏం ప్రభుత్వం?.. ఇలా కోపగించుకొని వెంటనే సెక్రటేరియట్‌కి వెళ్ళాడు. అతి కష్టంమీద చీఫ్‌మినిస్టరుతో ఇంటర్వ్యూ సంపాదించాడు.

“మీకుమేంఏ చేస్తేమాకుమంచినీళ్ళుకూడాఇవ్వరా?”అనినిలదీసిఅడిగాడు.

అప్పుడు చీఫ్ మినిస్టర్ బుచ్చయ్యకి ఓయాంగిల్ పారేసి దుర్యోధనుడిలా పకపక నవ్వి “అంతకంగారుపడ్తే ఎలా బ్రదర్.. తమిళ గంగో కర్నాటక గంగో తెప్పిస్తాం.. అందాకా ఇలా ఎడ్జస్టయిపోవాలి” అన్నాడు కూల్ డ్రింక్ తాగుతూ.

బుచ్చయ్య హతాశుడై పోయాడు. మళ్ళీ రోడ్డుమీద పడ్డాడు.

అప్పుడు రాత్రి ఎనిమిది గంటలైంది. బుచ్చయ్యకి ఒక ఇంటి కాంపౌండ్‌లో బావి కనిపించింది. చేదకూడా బావి గట్టునే ఉంది. ఇంక ఏమాత్రం ఆలస్యం చేయకుండా బుచ్చయ్య కాంపౌండ్ వాల్ దూకాడు. కానీ అతని దురదృష్టం రోడ్డుమీద వెళ్ళే ఎవరో చూశారు.

“దొంగ.. దొంగ..” అని అరిచారు. బుచ్చయ్య నీళ్ళను ముట్టక ముందే జనం అతన్ని తరిమారు. కాస్త దూరం పరుగెత్తాక బుచ్చయ్య వాళ్ళకి దొరికిపోయాడు. వాళ్ళు మీదపడి తన్నేంతలో బుచ్చయ్య గట్టిగా అరిచాడు తను దొంగ కాదని. తన దీనగాథని వాళ్ళకి వెళ్ళబుచ్చుకున్నాడు. వాళ్ళు జాలి పడ్డారు.

“పాపం.. ఈ ఊళ్ళో వుండి మనకి నీళ్ళు లేకుండా ఉండడం అలవాటైంది.. కొత్త ప్రాణం ఎలా గిలగిల్లాడుతున్నాడో చూడండ్రా..” ఎవరో అన్నారు గుంపులోంచి.

అక్కడ ప్రక్కన ఉన్న ఒకింటికి తీసుకెళ్ళారు. ఆ ఇంటావిడ ఒక అరగ్లాసు నీళ్ళిచ్చి “ఇవే మా ఇంట్లో మిగిలి ఉన్న కాసిని నీళ్ళు నాయనా. ఒక చుక్క వొలకుండా తాగు” అంది.

బుచ్చయ్య ఆ అరగ్లాసు నీళ్ళు తాగి తృప్తిగా ఊపిరి పీల్చుకుని హఠాత్తుగా భయంకరమైన ఆర్తనాదం చేశాడు.

“ఇప్పుడేకదయ్యా నీళ్ళు తాగావ్?.. అంతలో ఏమైంది?” ఇంటి యజమాని అడిగాడు.

బుచ్చయ్య కన్నీళ్ళుకారుస్తూ వాళ్ళకి రెండువేళ్ళు చూపించాడు. ❋